ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

బుధవారం 29-10-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :148 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్




## కాకినాడకు 150 కి.మీ దూరంలో
# మొంథా తీవ్ర తుపాను..
## రాత్రికి తీరం దాటే అవకాశం



అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తీవ్ర తుపాను ప్రస్తుతం విశాఖకు దక్షిణంగా 250 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 150 కి.మీ, మచిలీపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 70 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 15 కి.మీ వేగంతో కదులుతున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఇది ఉత్తర వాయవ్యంగా కదిలి.. ఇవాళ రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముంది.



తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

ఉభయ గోదావరి జిల్లాల్లో గాలుల తీవ్రత మొదలైంది. కాకినాడ తీరంలో ఇప్పటికే సముద్ర కెరటాలు ఎగసిపడుతున్నాయి. కాకినాడ, యానాం తీర ప్రాంతాలకు ఉప్పెన ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

యానాంలోని కనకలపేట, గెస్ట్‌హౌస్, పాత కోర్టు భవనం, ఎస్‌ఆర్‌కే కళాశాల వద్ద చెట్లు నేలకూలాయి. నేలకూలిన చెట్లను ఎప్పటికప్పుడు సహాయ సిబ్బంది తొలగిస్తున్నారు. అగ్నిమాపక, విద్యుత్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే



### కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం
### మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. పేజి 2లో

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

### 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
### చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు.

పేజి 2లో

## మావోయిస్టులకు
# భారీ దెబ్బ



- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

2లో

## తెలుగు రాష్ట్రాల్లో వార్ రూమ్‌లు ఏర్పాటు చేయండి: కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



దిల్లీ: 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగురాష్ట్రాల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు.

# పత్తిరైతులకు శుభవార్త






- నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు
- పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు

రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని పేజి 2లో

## హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణకు
# కేసీఆర్ నివాళులు



హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు తండ్రి, తన బావ తన్నీరు సత్యనారాయణ పార్థివదేహం వద్ద భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులర్పించారు. అనంతరం తన సోదరి లక్ష్మి, హరీశ్‌రావును ఆయన ఓదార్చారు. హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. కేసీఆర్ అక్కడికి వెళ్లి నివాళులర్పించారు.

# రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి

- బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఇంఛార్జి కలెక్టర్
- సదరం శిబిరం పరిశీలన

వైద్యులు రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ముందుగా దవాఖానలోని మెటర్నిటీ, ఆప్తమాలజీ, ఎమర్జెన్సీ వార్డులు, రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు. వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. రోగులకు మెరుగైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. శిబిరానికి ఎందరు వచ్చారు దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్థోకి సంబంధించిన సదరం శిబిరం నిర్వహిస్తుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. సదరం రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, వివరాల నమోదు, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి సౌకర్యాల తీరును ఆరా తీశారు. మొత్తం



50 మందికి ఆర్థోకి సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. సదరం శిబిరానికి రావడానికి మీరు ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? ఈరోజు శిబిరానికి రావాలని మా సిబ్బంది మీకు ఫోన్ చేశారా లేదా అని ఆరా తీశారు. శిబిరం నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు శిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని, ఫర్నిచర్ ఇతర ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, డీఆర్డీఓ శేషాద్రి, వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ యే..

- డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ మీసాల జయకుమార్..

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ మీసాల జయకుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెద్ద పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దూసుకు వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కొత్తగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. అన్ని మతాలకు వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేద కుటుంబాలకు ఉచిత కరెంటు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతుబంధు 12 వేలు కాంగ్రెస్ ఇచ్చిందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో జయ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# లైంగిక వేధింపులకు పాల్పడిన పాఠశాల సబర్డినేట్ అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

కరీంనగర్ జిల్లాలోని బాధిత మైనర్ విద్యార్థులు చదువుకునే పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్/అటెండర్గా పనిచేయుచున్న మహ్మద్ యాకూబ్ పాషా, తండి: మహ్మద్ మొహినుద్దిన్, వయస్సు: 30 సం.లు., దూదేకుల, స్వగామము: శాయంపేట గ్రామము, గీసుకొండ మండలము, ప్రస్తుత నివాసము: కురిక్యాల గ్రామము, గంగాధర మండలము, గత కొన్ని రోజులుగా పాఠశాలలో చదువుచున్న బాధిత మైనర్ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారి సున్నిత శరీర భాగాలను తాకుచున్నాడని, మరియు పాఠశాల సెలబ్రేషన్స్ రోజు రోజు చీర కట్టుకుని వచ్చిన బాధిత విద్యార్థినులతో ఫోటోలు దిగగా, వాటిని మార్ఫింగ్ చేసినానని బెదిరించి, పోస్ట్ చేసినాడని ఫిర్యాదులు రాగా, 1) జిల్లా చైల్డ్ %చ% మహిళా వెల్ఫేర్ అధికారి, 2) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, 3) మండల విధ్యాధికారి, 4) మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పాఠశాలను సందర్శించి, విద్యార్థినులతో విచారణ జరిపి, పైన తెలిపిన అభియోగాలు నిజమని నిరూపణ అయినందున, తేది: 27-10-2025 రోజు సాయంత్రం 5-00 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యురాలి ద్వారా గంగాధర పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయబడినది. అట్టి ఫిర్యాదుపై బిఎన్ఎస్, పోక్సో మరియు ఐటి చట్టం కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, కరీంనగర్ రూరల్ అసిస్టెంట్ కమీషనర్ జి. విజయకుమార్ గారు దర్యాప్తు చేపట్టి, వేగవంతంగా కేసు విచారణ చేయగా, పాఠశాలలో చదువుచున్న కొందరి విద్యార్థినులపై లైంగిక దాడిచేసినట్లు ఋజువు అయినది. వెంటనే, గంగాధర యస్.ఐ, మరియు సిబ్బందిని నిందితుడిని పట్టుకొనుటకు ఆదేశించగా, ఈ రోజు తేది: 28-10-2025 ఉదయం 10-15 గంటలకు, నిందితుడు మహ్మద్ యాకూబ్ పాషాను కరీంనగర్లోని రేకుర్తి చౌరస్తా వద్ద అరెస్టు చేసి, వైద్య పరీక్షల అనంతరము, సంబందిత కోర్టులో హాజరు పర్చి, రిమాండుకు పంపనైనది. మైనర్ అమ్మాయిలు మరియు మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక దాడులకు పాల్పడే నిందితులపై కఠిన చర్యలు తీసుకొనబడతాయి. పాఠశాల, కళాశాలలో చదివే విధ్యార్థినులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చేసే మహిళలు వేధింపులు మరియు లైంగిక



దాడులకు గురయినట్లయితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా తెలుపనైనది.

అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్,
కరీంనగర్ రూరల్.

# గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట విద్యార్థులు భోజనం చేస్తుంటే టీచర్ లు ఎవరు మానిటర్ చేయడం లేదు.. విద్యార్థులు భోజన ప్రక్రియను మానిటర్ చేస్తేనే వారు క్రమశిక్షణా పాటిస్తారని ఇష్టానుసారంగా వదిలేస్తే ఎలా అని ప్రిన్సిపాల్ తీరుపై జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, తెలంగాణ సామాజిక బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ప్రక్రియను తనిఖీ చేశారు. విద్యార్థులు భోజనం చేసే సమయంలో టీచర్లు మానిటర్ చేయాలని సూచించారు. రోజు విద్యార్థులందరూ తిన్నకే టీచర్ లు అందరూ తినాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థుల హాజరు ప్రకారం రైస్ కూరగాయలు కొలత ప్రకారం ఇవ్వాలని ఫుడ్ చెకింగ్ టీచర్ ను ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల భోజనం వసతి, చదువు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



# సిటిజెన్ క్లబ్ లో పోలీసుల ఆకస్మిక తనిఖీ

సిద్దిపేట పట్టణంలోని ఓ క్లబ్ లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డబ్బులు పెట్టి పేకాట అడుతున్న 50 మంది పై కేసు నమోదు చేశారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సిటిజన్ క్లబ్ లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, వన్ టౌన్ పోలీసులు బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. 6 టేబుల్ల చుట్టూ 50 మంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి విచారించగా 50 మందిలో ఇద్దరు వ్యక్తులు ఫోన్ పే / గూగుల్ పే ద్వారా డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయగా, మరో 5 గురు 20 ప్లాస్టిక్ కాయిన్స్ కలిగి ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 43 మంది క్లబ్ లో పేకాట ఆడి ఆ వివరాలను స్కోర్ కార్డ్ లో నమోదు చేసుకొని క్లబ్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత ఎవరికీ రావల్సిన డబ్బులు వాళ్ళ తీసుకుంటున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ మేరకు సిటిజన్ క్లబ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ తో కలిపి 50 మందిని అదుపులోకి తీసుకొని 2 సెల్ ఫోన్ లు, 8 ప్లే కార్డ్



సెట్స్, 6-స్కోర్ కార్డులు , 20-ప్లాస్టిక్ కాయిన్స్ ని స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. సిద్దిపేట వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో 50 మంది పై గేమింగ్ యాక్ట్ కింద కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఏసీపీ రవీందర్ రెడ్డి హెచ్చరించారు

# డిసిసి అధ్యక్ష పదవిలో మున్నూరు కాపులకు సమచిత స్థానం కల్పించాలి

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రాన్ని అందజేసిన మున్నూరు కాపు నేతలు

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి బీసీ లకు కేటాయించాలని కోరుతూ మంగళవారం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి మున్నూరు కాపులకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరుతూ తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ జగిత్యాల మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ మున్నూరు కాపు నేతలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీకీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంపికకు కూడా బీసీలకు 42 శాతం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ మున్నూరు కాపులకు కూడా సమచిత స్థానం కల్పించాలని కోరుతూ జగిత్యాల జిల్లాలో మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నారు కావున జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మున్నూరు కాపు చెదలు సత్యనారాయణకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు



# మోడీ స్కానర్ శాలువా

- రూపొందించిన సిరిసిల్ల నేత కార్మికుడు
- షాలువ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి

సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత కళాకారుదు నల్ల విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ప్రగతిపై పట్టు దారంతో "మోడీ స్కానర్"శాలువాను రూపొందించాడు. శాలువాపై ఉన్న స్కానర్ను స్మార్ట్ఫోన్తో స్కాన్ చేస్తే.. నరేంద్ర మోడీ చేసిన దేశ ప్రగతిని చూపుతూ ఫోటోలు కనిపిస్తాయని నల్ల విజయ్ పేర్కొన్నారు. శాలువాను పట్టు దారాలతో, జారీ తో 32 ఇంచుల




వెడల్పు, రెండున్నర మీటర్ల పొడవు తో శాలువాను నేశాడు. శాలువాను తయారు చేయడానికి 12 రోజుల



సమయం పట్టిందని తెలిపాడు. శాలువాను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. త్వరలో ప్రధాన మోడీకి అందజేయనున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు.

## పట్టు చీర ఆవిష్కరణలు

ఇంతకుముందు నల్ల విజయ్ మొదటిసారిగా అగ్గిపెట్టెలో ఇమిడి పట్టుచీరను వేశాడు. అదే స్ఫూర్తితో ఉంగరంలో దూరం, ఊసరవెల్లి లాగా రంగులు మార్చి చీరను, చందనలు వెదజల్లే చీరలు, పట్టుచీరతో తయారు చేశాడు. అలాగే ఆపరేషన్ సింధూర్ శాలువాను మగ్గంపైన వేశాడు. ఇటీవల పీఎం నరేంద్ర మోడీ చేతులకు శాలువాను అందించి ఆవిష్కరించారు.

# విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

- గుడిసె దగ్ధం కి సెస్ అధికారులే కారణమా



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలంలోని ముచ్చర్ల తండా లో గుగులోత్ రాజు నాయక్ చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైంది. ఈ ఘటనలో దాదాపు రూ. 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. తండాలో మొత్తం కరెంట్ డబుల్ ఫేస్ వస్తుందని గతంలో హెల్పర్ కి చాలా సార్లు చెప్పిన ఏమాత్రం పట్టించుకోలేదని, కరెంటు ఎక్కువ వస్తుందని, ఏదైనా ప్రమాదం జరుగుతే ఎలా అని చెప్పిన గాని రేపు మాకు అనుకుంటూ హెల్పర్ రాలేదు అని వారి కారణంగానే ఈరోజున నా గుడిసె కాలిపోయిందని బాధితుడు లబోదిబోమంటున్నాడు. సెస్ అధికారులు, ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరాడు.

